# 12న నల్గొండలో విశ్వకర్మ మహిళ పురస్కారాలు

**చండూరు, మార్చి 10 (మనం న్యూస్) :** మార్చ్ 12 న ఆదివారం నల్లగొండలో జరిగే విశ్వకర్మ మహిళా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సాంస్కృతిక ప్రధాన కార్యదర్శి,విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం మండల అధ్యక్షులు, నల్లగొండ జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం చండూరు మండల కన్వీనర్ మద్దోజు సుధీర్ బాబు కోరారు. మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విశ్వకర్మ మహిళలకు నల్లగొండ విశ్వకర్మ భవన్ లో ఆత్మీయసత్కారము జరుగుతుందని,అధిక సంఖ్యలో మహిళలు విచ్చేయవలసిందిగా ఆయన కోరారు.

చండూరు మండలం నుండి సామాజిక సేవ రంగంలో మద్దోజు రాగిణి, సాహిత్యము కళా రంగం లో రామగిరి శోభారాణి, వైద్యరంగంలో డాక్టర్ స్వాతి, విద్యారంగంలో కె. పద్మజ అధ్యాపకురాలు చండూరు డిగ్రీ కాలేజ్ లు ఎంపికయ్యారు. వీరికి మద్దోజు సుధీర్ బాబు అభినందనలు తెలియజేశారు.




# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 11 | మార్చి | 2023 | పేజీలు :5


# వైద్య రంగంలో తెలంగాణకే తలమానికం ఎయిమ్స్

## రాష్ట్ర హైకోర్టు జడ్జి లక్ష్మణ్
## ఎయిమ్స్ లో ఘనంగా మూడవ వార్షికోత్సవ వేడుకలు..

**బీబీనగర్: మార్చి10, (మనం న్యూస్) :** అధునాతనమైన వైద్య సేవలు అందించడంలో ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) రాష్ట్రానికే తలమానికంగా మారనుందని రాష్ట్ర హైకోర్టు జడ్జి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఎయిమ్స్ లో మూడవ వార్షికోత్సవ వేడుకలు డైరెక్టర్ వికాస్ భాటియా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో హైకోర్టు జడ్జి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గొప్ప ఆశయాలతో మెడికల్ రంగంలో అడుగుపెట్టిన విద్యార్థులు కష్టపడి మీ లైఫ్ గోల్ ను రీచ్ అవ్వాలని సూచించారు. జిల్లాలోని రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన వాడినని, ఇక్కడి ప్రాంతం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మూడు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచురించిన బుక్ లెట్ ను ప్రారంభించి, చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి గోల్ మెడల్స్ ను అందజేశారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో






డీన్ నారంగ్, సూపరిండెంట్ నీరజ్ అగర్వాల్, ప్రోగ్రాం ఆఫీసర్ మహేశ్వర్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవితంలో భాగంగా ఫోన్ వినియోగం

## నల్లగొండలో బిగ్ బాస్ ఫేమ్ శివ జ్యోతి, జబర్దస్త్ అదిరే అభి సందడి

**నల్గొండ, మార్చి 10(మనం ప్రతినిధి ) :** నల్లగొండ జిల్లా కేంద్రంలో బిగ్ బాస్ ఫేమ్ శివ జ్యోతి సందడి చేశారు. హైదరాబాద్ రోడ్ లోని ఇక్కడి బీట్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మల్టీ బ్రాండ్ మొబైల్ రిటైల్ చైన్ సెల్ బే ' నల్లగొండ రెండవ స్టోర్ ను బిగ్ బాస్ ఫేమ్ శివ జ్యోతి తో పాటు నటుడు, జబర్దస్త్ ఫేమ్ అదిరే అభిలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి శివ జ్యోతి మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగం అనేది నిత్యజీవితంలో బాగమైందన్నారు. ప్రపంచం లో ఎక్కడా ఉన్న ఈ మొబైల్ ఫోన్ వ్యవస్థ మానవ సంబంధాలకు చేరువలో ఉంచుతోందని ఆమె అన్నారు. తక్కువ కాలం లోనే ఇంత వేగంగా విస్తరిస్తున్న సెల్ బే, రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో, మండలాల్లో ప్రారంభించి తమ సేవలను విస్తరించాలని ఆమె ఆకాక్షించారు. అదిరే అభి మాట్లాడుతూ మైబైల్ ఫోన్ లగ్జరీ వస్తువు కాదని ఇప్పుడు ఎసెన్షియల్ కమాడిటీగా మారిందని అభిప్రాయపడ్డారు. సెల్ బే సంస్థ ఎం.డీ సోమ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణలో 50కి పైగా స్టోర్ లు కలిగిన తమ సంస్థ టైర్ 3, టైర్ 2 పట్టణాల్లో మరిన్ని సెల్ బె షోరూ లను ప్రారంభించనున్నామని చెప్పారు. ఇక దక్షిణాదిలో సెల్ బె స్టోర్లను విస్తరించే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని నాగరాజు మీడియాకు తెలిపారు. సెల్ బే డైరెక్టర్ సుహాస్ నల్లచెరు మాట్లాడుతూ, ఈ లాంచింగ్ సందర్భంగా జిల్లా వినియోగదారులకు ప్రతి మొబైల్ కొనుగోలు పై కచ్చితమైన బహుమతులు, ఆఫర్ల తో పాటు 0% ఫైనాన్స్ ఆప్షన్ లు పొందవచ్చు అన్నారు. సెల్ బే వైస్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్ అన్ని బ్రాండ్ ల మొబైల్స్ తో పాటు, లాప్టాప్, కంపెనీల స్మార్ట్ టీవీ లు, స్మార్ట్ వాచ్ ,స్మార్ట్ వాటర్ ప్యూరిఫైయర్స్, పర్సనల్ కేర్ మరియు అన్ని రకాల మొబైల్ ఆన్ని రకాల ఫాషన్ ఆక్సిసిరీస్ లభిస్తాయి అని చెప్పారు.





# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి : సీఐ రామలింగారెడ్డి

**హుజూర్‌నగర్,మార్చి10,మనంన్యూస్:** విద్యార్థులు ప్రాథమిక స్థాయి నురిడి ఉన్నత లక్షా ్యలను ఏర్పరుచుకొని భవిషత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని సీఐ రామలింగారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్, డీగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫేర్‌వల్ డే కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి, ప్రియదర్శిని విద్యసంస్థల చైర్మన్ డా. పశ్య శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ కట్టా వెంకట్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి కష్టపడి సాధించుకోవాలన్నారు. చదువులతో పాటు సామాజిక సేవ కార్యక్రమాల్లో చేపట్టాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈవ్ టిజింగ్ నేరమని కళాశాల్లో అందరూ ఎటువంటి కల్మషాలు లేకుండా క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. కళాశాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మట్టపల్లి రవిందర్, బాలసైదులు, అధ్యపకులు, విద్యార్థినివిద్యార్తులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి పూలే

**తుంగతుర్తి మార్చి 10 మనం న్యూస్:** గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే అని గ్రంథాలయ చైర్మన్ గొపగాని రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమావేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, ఆడబిడ్డలకు విద్యను అందించడానికి నిరంతరం పాటుపడి సమాజంలో ఉన్న ఋుగ్మతలను ప్రారద్రోలిన వ్యక్తి సాయిత్రిబాయి అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు కటికం వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, దొంగరి శ్రీనివాస్, వెంకటనారాయణ, పరమేష్, జలేందర్, వెంకన్న, రవికూమార్, శ్రీనివాస్, వంశీ, వెంకన్న, రాంబాబు, మహేష్, వెంకటేష్, కిరణ్, సాయి, గోపి తదితరులు పాల్గోనారు.

**మహిళా లోకానికి స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయి**

మహిళాలోకానికి స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయి పూలే అని బీసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లే అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బిసి భవన్‌లో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... చదువుపై ఆమె ఆశయ సాధన కోసంనిరంతరం శ్రమించారని అన్నారు. మహిళలకు చదువు అవసరాన్ని గుర్తించి తాను మరణించేంతవరకు దీనిపై అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. అలాంటి మహోన్నతమైన ఆశయంతో నడిచి





అనేకులకు స్ఫూర్తిగా నిలిచిన పూలే జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని కొరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రంగయ్య, మల్సూర్, ఉపేందర్, అనసూయ, నిర్మల, వాణి, వసంత, ఉషారాణి, సైదమ్మ, రమణ, లక్ష్మీ, పద్మ, వెంకటమ్మ తదితరులుపాల్గొన్నారు.

## దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



**బీబీనగర్, మార్చి 10 (మనం న్యూస్)** : మండలంలోని గూడూరు గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు చౌటుప్పల్ పరిధిలోని దివీస్ లాబరేటరీ పరిశ్రమ ఆధ్వర్యంలో అందజేసిన స్టీల్ వాటర్ బాటిల్స్ ను శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డిల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివీస్ యాజమాన్యం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు, బాటిల్స్ ను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, ఉపాధ్యాయులు స్రవంతి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వేములపల్లి, మార్చి 10 (మనం న్యూస్)** : వేములపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ రావులపెంట పాఠశాల యందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మంగళ మాట్లాడుతూ విద్యార్థులు ఈ రోజు వివిధ పాత్రలు పోషించారు. భవిష్యత్తులో వారు పోషించిన పాత్ర లో ఒదిగి పోయేలా కృషి చేసి, మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. హెచ్ఎంగా శ్రీవాణి, గవర్నర్ గా వాణి, విద్యా శాఖ మంత్రి గా సౌజన్య, కలెక్టర్ గా భవ్య, ఎంపీగా ఈశ్వర్, ఎమ్మెల్యేగా శివమణి, డీఈఓగా స్పందన, ఉపాధ్యాయులు గా చరణ్,హోమేష్, శ్రీలతలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, వినోద్ కుమార్,కృష్ణయ్య,చైతన్య లత, నల్లమేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య ,విజయ నిర్మల,కరీం, సక్కుబాయి,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 14న జూలూరు పిఏసీస్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయండి




**భూదాన్ పోచంపల్లి, మార్చి 10 (మనం న్యూస్)**: భుధాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ముందు జరిగే ఈనెల 14వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు వారు మాట్లాడుతూ రైతాంగానికి అన్ని విధాలా ప్రభుత్వం నుండి సహకారం అందించడానికి తగిన సూచనలు సలహాలు చైతన్యం కల్పించడానికి నూతన వ్యవసాయ విధానాన్ని తెలియజేయడానికి ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేడు అవినీతికి మారిందని అన్నారు జూలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో రైతుల నుండి వచ్చిన వడ్డీలు చెల్లిస్తుంటే ఆ వడ్డీలను సొసైటీ ఖాతాలో జామ చేయలేదని రైతుల సొమ్మును యధావిధిగా ఖాతాలలో జామ చేయాలని వెంటనే సమస్యను పరిష్కరించి 44 లక్షల రూపాయలను వెంటనే రికవరీ చేయాలని అవకతవకలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ఈనెల 14 వ తేదీన జూలూరులో జరిగే కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాజయకులు కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి , మంచాల మధు , దాసరి రాజు బుగ్గ లక్ష్మయ పాల్గొన్నారు

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వీరెల్లి చంద్రశేఖర్



**నల్లగొండ, మార్చి 10 (మనం న్యూస్)**: ఈ సందర్భంగా విరెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఆదేశాలను కార్యక్రమాలను ప్రజలకు మేలు జరిగే విధంగా నేను చిత్తశుద్ధితో పనిచేస్తా మన్నారు. జాతీయ పార్టీ, రాష్ట్ర పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ అదేవిధంగా ప్రజాక్షేత్రంలో కేసీఆర్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా పనిచేస్తాను . పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తనాని అన్నారు. నా నియామకానికి కృషిచేసిన కేంద్ర మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ జి కిషన్ రెడ్డి గారికి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమేందర్ రెడ్డి బంగారు సృతి గారికి దుగ్యాల ప్రదీప్ గారికి మాజీ శాసనమండలి నాయకులు శ్రీ ఎం రామచంద్ర రావు . జి మనోహర్ రెడ్డి గారికి ఆర్.ప్రదీప్ గారికి , ఎం.శ్రీనివాస్ గౌడ్ గారికి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.

## మాధారంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు..

### – పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం..





**బీబీనగర్, మార్చి 10 (మనం న్యూస్)** : మండలంలోని మాధారం గ్రామంలో బొడ్రాయి పున ప్రతిష్ట వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మందడి అలివేలు రాంరెడ్డి, ఎంపీటీసీ జిట్ట రజిత అమరెందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పంజాల సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సతిరెడ్డి, గూడూరు సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, బీబీనగర్ ఎంపీటీసీ టంటం భార్గవ్, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, నాయకులు మందడి వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, కురిమిండ్ల కృష్ణారెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వీగిపోయిన అవిశ్వాస తీర్మానం : చైర్మన్ విజయం





**అనంతగిరి, మార్చి 10 (మనం న్యూస్)** : మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో గత నెల రోజులు క్రితం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ డైరెక్టర్లు సంఘ చైర్మన్ ను తొలగించాలని అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే శుక్రవారం దీనిపై జిల్లా కోపరేటివ్ అధికారి నామ శ్రీధర్ అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదు చేసిన డైరెక్టర్లు కొంత సమయం వేచి ఉన్నాగాని సమావేశానికి ఒక్కరు కూడా రాకపోవడంతో అవిశ్వాస తీర్మానం విరిగిపోయినట్లు డి సి ఓ తెలిపారు సంఘ చైర్మన్ గా నెల్లూరి ఉషారాణిని కొనసాగుతున్నట్లు తెలిపారు

**ఓర్వలేకనే నాపై నిందారోపణలు: చైర్మన్ నెల్లూరి ఉషారాణి**

రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొందరు నాపై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని నెల్లూరు ఉషారాణి అన్నారు.నాపై అసత్య ప్రచారం చేస్తూ అవకతవకలకు పాల్పడ్డట్టు నాపై అవిశ్వాసం ప్రవేశపెట్టి తొలగించాలని కొంతమంది డైరెక్టర్లకు లేనిపోని మాయమాటలు చెప్పి వారిని ప్రలోభాలకు గురిచేసి నాపై ఫిర్యాదు చేశారని ఎంతమంది ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన చివరకు అవిశ్వాస తీర్మానంలో నిజమే గెలిచిందని పేర్కొన్నారు.

## ఎట్టకేలకు భువనగిరి – గుర్రాలదండి రోడ్డు పనులు ప్రారంభం..

### – ఎమ్మెల్యే పైళ్ల సహకారంతో రూ. కోటి 80 లక్షలు మంజూరు.

### – పనులను పరిశీలించిన ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్.



**బీబీనగర్, మార్చి 10 (మనం న్యూస్)** : గుర్రాలదండి నుంచి భువనగిరికి వెళ్లే రోడ్డు గత కొన్ని యేండ్లుగా గుంతలమయంగా మారడంతో ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా తయారైంది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లగా, రెన్యువల్ బీటీ రోడ్డుకు గాను రూ. ఒక కోటి 80 లక్షలు మంజూరు అయ్యాయి. ఇట్టి రోడ్డు పనులను శుక్రవారం గొల్లగూడెం గ్రామం వద్ద ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోరకంటి బాలచందర్, గుర్రాలదండి సర్పంచ్ బానోతు లాలు నాయక్, పెద్దపలుగుతండా సర్పంచ్ బిచ్చాలు నాయక్, నీలతండా సర్పంచ్ నూనావత్ శ్రీనివాస్, గొల్లగూడెం సర్పంచ్ గుండెబోయిన రమేష్ యాదవ్, ముగ్దంపల్లి మాజీ సర్పంచ్ ఒగ్గు పాండు, ముగ్దంపల్లి ఉపసర్పంచ్ శెట్టి నరేష్ యాదవ్, తెరాస నాయకులు చంద్రబాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుముల గ్రామ శివాలయం పునర్నిర్మాణం



**హాలియా, మార్చి 10 (మనం న్యూస్)** : ఆహల్య నది ఒడ్డున అనుముల గ్రామంలో గల పురాతన శివాలయం నీ పునర్నిర్మాణ పనులని అనుముల శివాలయ నూతన కమిటీ ఆధ్వర్యంలో అనుముల గ్రామ పురోహితులు శ్రీ సీతారామయ్య అయ్యవారిచే మరియు ఇతర వేద పండితులచేశాస్త్రం ప్రకారం శివాలయం దగ్గర పూజలు చేసి ప్రారంభించడం జరిగింది...ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు:– మజ్జిగపు అశోక్ రెడ్డి,,,, గౌరవ అధ్యక్షులు:– కాకునూరి నారాయణ గౌడ్, మిట్టపల్లి వాసులు, చెరుకూరి కిరణ్ కుమార్, చింతల చంద్రారెడ్డి, జూపల్లి శ్రీనివాస్,, ఎడవల్లి సోమశేఖర్ ప్రధాన కార్యదర్శి;– పిల్లి ఆంజనేయులు కోశాధికారి :– చిట్టిప్రోలు శ్రీధర్, ఉపాధ్యక్షులు:– దేపావత్ ప్రసాద్ నాయక్, తక్కెళ్ళపల్లి సైదులు, జినకల హరిప్రసాద్,,,, సహాయ కార్యదర్శులు:– కుందూరు శ్రీనివాస్ రెడ్డి ,ఎడవల్లి రంజిత్ ,పిల్లి బాలయ్య, తూటిపల్లి బాలకృష్ణ,,, కార్యవర్గ సభ్యులు:– జూపల్లి కృష్ణ, కాకునూరి శ్రీనివాస్, సింగారపు నగేష్, బక్కతట్ల శ్రీను ,గ్రామ పెద్దలు గాదె అశోక్ రెడ్డి ,కుందూరు వెంకట్ రెడ్డి, జూలకంటి హనుమంత రెడ్డి, గాదె సైదిరెడ్డి కాకునూరి వెంకయ్య, కాకునూరి చంద్రశేఖర్, కుందూరు పెద్ద వెంకటరెడ్డి, జంపాల ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి



**హాలియా, మార్చి 10 (మనం న్యూస్) :** చదువుల తల్లి, అణగారిన వర్గాలకు అక్షరాలు నేర్పిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతిని మండలంలోని ముకుందాపురంలో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ాసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ నాటి సమాజంలో మహిళలకు అణగారిన బడుగు బలహీన వర్గాలకు విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ వారికి చదువులు చెప్పించడంలో విశేషంగా కృషి చేశారని, మనువాదం వేళ్ళు నుకుపోయిన సమాజంలో స్త్రీ సమానత్వం కోసం కృషి చేసిందని ఆయన అన్నారు. నాడు ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కొనియాడారు. సావిత్రిబాయి పూలే త్యాగం నేటి సమాజం మరువలేనిదని, నేటి సమాజంలోని ఒకరు అమా ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, కందుకూరి కోటేష్, ముకుందాపురం గ్రామ శాఖ కార్యదర్శిలు మల్లికంటి చంద్రశేఖర్ పాలోజు సుదర్శన్ బొడ్డుపల్లి శ్రీకాంత్ అరవింద్ కళ్యాణ్ సలికంటి పరుశరాములు శ్రీను పులి వెంకటేష్ కైలాష్ తదితరులు పాల్గొన్నారు

## మేదరి కులస్తులు అన్ని రంగాల్లో ముందుండాలి



**నల్లగొండ, మార్చి 10 (మనం న్యూస్) :** మేదరి కులస్తులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల సుజాత అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు జర్రిగల లత, జిల్లా గౌరవ సలహాదారులు రుక్మిణి, పిల్లి వజ్రమ్మ, పిల్లి మాధవి, నోముల కనక లక్ష్మి, నోముల అమరేశ్వరి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం సరికాదు



**నల్లగొండ, మార్చి 10 (మనం న్యూస్) :** ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం సరికాదని నల్లగొండ సూర్యాపేట జిల్లాల స్త్రీ శిశు సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ మాలే శరణ్య రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆమె మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కక్షగట్టి కావాలని కవితపై ఇరికించాలని చూస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం దుబ్బ రూప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో నాయకురాలులు సింగం లక్ష్మి, సంకు ధనలక్ష్మి, కొమ్ము విమలమ్మ, రామేశ్వరి, గున్ రెడ్డి సరోజ, బత్తుల సంధ్య పాల్గొన్నారు.

## సంత వేలం వాయిదా



**తిరుమలగిరి మార్చి 10 మనం న్యూస్:** మున్సిపల్ పరిధిలో ప్రతి బుధవారం నిర్వహించే సంత వేలం పాట వాయిదా పడింది. శుక్రవారం మున్సిపల్ అధికారులు సంత వేలం పాటకు కాంట్రాక్టర్లను పిలిచారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం కాంట్రాక్టర్లు వేలం పాట పాడ డక పోవడంతో వాయిదా వేసినట్లు, తదుపరి తేదీ ప్రచురించిన తర్వాతే వేలం పాట ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీనివాస్, మేనేజర్ ఖదీర్, పాల్గొన్నారు.

## భారతదేశం గర్వించదగిన పథకం ఆయుష్మాన్ భారత్

**సూర్యాపేట టౌన్ మార్చి 10 మనం న్యూస్:** భారత దేశం గర్వించదగిన పథకం ఆయుష్మాన్ భారత్ పథకమని బిజేపి శ్రేణులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 8, 30 వార్డులలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ప్రమాదబీమాను పొందవచ్చునని పేర్కొన్నారు. నిరుపేదలకు, బడుగుబలహీన వర్గాలకు ఆర్థిక తోడ్పాటు అందించే పథకాన్ని ప్రధాని మోడీ 2018లోనే ప్రవేశ పెడితే, ఇప్పటి వరకు తెలంగాణ లో సిఎం కేసిఆర్ ప్రచారం చేయడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పల్స మల్సూర్, సలిగంటి సరిత, నాయకులు మల్సూర్‌గౌడ్, వీరేంద్ర, వెన్న శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల శిక్షణ తరగతుల ను విజయవంతం చేయండి



**సూర్యాపేట టౌన్ మార్చి 10 మనం న్యూస్:** నేటి నుండి ఆదివారం వరకు రెండు రోజులు నిర్వహించనున్న జర్నలిస్టుల శిక్షణ తరగతులకు సంఘాలకు అతీతంగా మీడియాలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి శిక్షణ తరగతిలో మెళకువలను సీనియర్ల సలహాలు, సూచనలను తీసుకొనాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌ఎన్‌బి బంగ్లాలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ...... నేటి సమాజంలో మీడియా పోషిస్తున్న పాత్ర ఎంతో గొప్పదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వార్త సేకరణ, వాటి మెళకువలు మొదలుకొని, ప్రతి వార్తను విలేకరులు ప్రచురించే సందర్భంలో ప్రాధన్యత గల వార్తలను వ్రాసే తీరుకు సంబంధించి సీనియర్ పాత్రికేయులు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో పాటు, జర్నలిస్టులు చిల్ల మల్లేషం, బిటి గోవింద్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దిలీప్ రెడ్డి, బుచ్చన్న, జులూరి గౌరీశంకర్, ఘంటా చక్రపాణి లాంటి ప్రముఖులు రెండు రోజుల పాటు ప్రసంగించనున్నారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్, బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్‌ఓ రమేష్, రెడియో ఇంజనీర్ విభాగం మల్లేష్, ఎఓ పూర్ణ చంద్రరావు, ఓఎస్‌డి రెహమాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి



**హుజూర్‌నగర్,మార్చి10,మనంన్యూస్:** తెలంగాణ మీడియ అకాడమీ ఆధ్వర్యంలో సూర్యపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌వి డిగ్రీ కళాశాల అడిటోరియంలో 11,12తేదిల్లో నిర్వహించనున్న జర్నలిస్టు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ టీయూడబ్ల్యుజే -143యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..... సమాజంలో జర్నలిస్టులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని జర్నలిస్టులు రాసే వార్తలలో మెళకువలు నేర్చుకునేందుకు నిష్ణాతులైన నిపుణల చే నిర్వహించనున్న ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని జర్నలిస్టు రంగంలో ఉన్న ప్రతిఒక్కరూ ఈ శిక్షణ తరగతులకు హజర్ కావాలన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్, హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యాయాదవ్, గాదరి కిషోర్‌కుమార్, జిల్లా జెడ్పీ చైర్మన్ గుజ్జా దీపికయుగందర్‌రావులు ముఖ్యఅతిథులుగా హజరై శిక్షణ తరగతులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, ఎలక్ట్రానిక్ మీడియ నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజారమేష్, జిల్లా నాయకులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పండ్ల నాగరాజు, సీనియర్ జర్నలిస్టులు నక్క నరేష్, వట్టికూటి మహేష్, జానీపాషా, తండు నరేష్, బండి నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.



## శారద నిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాల అందజేత

**తుంగతుర్తి మార్చి 10 మనం న్యూస్:** మండల కేంద్రంలోని గ్రంథాలయానికి శుక్రవారం శారదనిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 5000 విలువ చేసే పుస్తకాలను గ్రంథలయా చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...... ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని ట్రస్ట్ ద్వారా మున్ముందు ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు అక్కేనేపల్లి శ్రీనివాస్, సభ్యులు నాగరాజు, నాగరాజు, కమలాకర్, డైరెక్టర్ షేక్ వహిద్, ఉప్పల నాగమల్లు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## యువత వ్యాపారాల్లో రాణించాలి

**సూర్యాపేట టౌన్ మార్చి 10 మనం న్యూస్:** వ్యాపారరంగంలో యువత రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఆదర్శంగా నిలవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని అన్నారు. శుక్రవారం పట్టణంలోని అమ్మ హస్పటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య జ్యూస్ సెంటర్‌ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కేవలం ఉద్యోగం కొరకు చూడకుండా తనకు నచ్చిన వ్యాపరాన్ని ఏర్పాటు చేసుకుని యువత రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదగోని చంద్రయ్య, మహేష్, రామకృష్ణ, సాయి, వీరయ్య, శ్రీకాంత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పూలే వర్ధంతి సందర్భంగా నివాళి



**తిరుమలగిరి మార్చి 10 మనం న్యూస్:** సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పూలే ఆధ్యాయన వేదికా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూల మాల వేస్తు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...... మహిళా విద్యాభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని, విద్యా ద్వారానే సమాజంలో ఎంతో గుర్తింపు ఉంటుందని, ఎంతో మందికి విద్యను అందించిన గొప్ప సంస్కర్త, ప్రధానోపధ్యాయురాలు అని కొనయడారు. ఈ కార్యక్రమంలో జిఎం పిఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, బిసి నాయకులు తన్నీరు రాంప్రభు, ఎమ్మెస్‌పి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమయ్య, నాయకులు యాదగిరి గౌడ్, శ్రీకాంత్, కృష్ణమూర్తి, శ్యామ్ యాదవ్, చంటి చారి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు సేవ చేయడం పూలే ప్రత్యేకత**

నిరుపేదలకు, విద్యకు దూరమైన వారికి సేవ చేయడం సావిత్రిబాయి పూలే ప్రత్యేకత అని కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. శుక్రవారం నలంద జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమావేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కొలిచలమ శ్రీనివాస్, నాయకులు ఉపేందర్, కావేరి, సునీత, లక్ష్మీ, కల్పన, రజిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

**బీద బడుగుబలహీనులకు నిరంతరం సేవలు చేసిన పూలే**

బీద బడుగుబలహీనవర్గాలకు నిరంతరం సేవలు చేస్తు వారి సంక్షేమం కొరకు హక్కుల సాధనకై పోరాటాలు చేసిన గొప్ప నాయకురాలు సావిత్రిబాయి పూలే అని బిసి సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లమల్ల నర్సింహ, మారపాక వెంన్న, భూపతి నారాయణగౌడ్, అక్కినపెల్లి జానయ్య, ఊర గాయత్రి, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌గా పనిచేసే మహిళా ఉద్యోగులు సన్మానానికి అర్హులుకాదా



**తుంగతుర్తి, మార్చి10(మనం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు వారోత్సవాలలో భాగంగా రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్న మహిళలనే గుర్తించి సన్మానించడం ఎంత వరకు సమంజసం అని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 60శాతం మందికి పైగా విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పుతూ, భావిభారత సమాజ నిర్మాణం కోసం చాలిచాలని జీతాలతో నిరంతరం పాటుపడుతున్న ప్రైవేటు మహిళా ఉపాధ్యాయురాలు మహిళలు కాదా వారికి ఏది సన్మానం అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రైవేటు ఉపాధ్యాయులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు తప్ప కనీస గౌరవం లేదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పిన నాయకులు అవసరం తీరగానే ముఖం చేటేసారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలని నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు.

# కళ్యాణం.....కమనీయం

## ....కన్నుల పండువగా శ్రీవారి కళ్యాణోత్సవం...
## గోవింద నామస్మరణతో మర్మోగిన గౌడుకొండ్ల(వీ.టి.నగర్)



**చింతపల్లి మార్చి 10(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్) కొండపై నెలకొన్న శ్రీవారి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగాకళ్యాణోత్సవం నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో విశ్వక్షేన పూజ, ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం చేయించి వివిధ రకాల పువ్వులతో దేవాలయ ప్రాంగణంలో సన్నాయి మేళ-తాళల మధ్యన ఊరేగించి మండపంలోకి తీసుకవచ్చారు.అహోబిలం మఠం అర్చకులు వైష్ణవ ఆచార సంప్రదాయ ప్రకారం చేశారు.భక్తుల రాకతో ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మర్మోగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీచైర్మన్ మల్లోజు శైలజ జగన్‌చారి, చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, గొడుకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్, ధర్మకర్తలు మాస మంజుల భాస్కర్, అండేకార్ హరిప్రసాద్, రాచమళ్ల కార్తీక్, కంకణాల రాజేశ్వర్ రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

**......శాంతిభద్రతల పరిరక్షణకు కృషి: సీఐ విఠల్ రెడ్డి**

శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పూడు పోలీస్ వ్యవస్థ కృషి చేస్తుందని నాంపల్లి సీఐ విఠల్ రెడ్డి అన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళ్యాణోత్సవం జరిపారు. ఈ మేరకు చింతపల్లి ఎస్సై బాలకృష్ణ, నాంపల్లిఎస్సై ఆధ్వర్యంలో భద్రత కల్పించారు.



# చింతపల్లి ఎస్సైగా బాలకృష్ణ బాధ్యతలు స్వీకరణ

**చింతపల్లి మార్చి 10(మనం న్యూస్):** చింతపల్లి నూతన ఎస్సైగా దేవరకొండ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సీహెచ్. బాలకృష్ణ చింతపల్లి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్సై రమేష్‌ను నల్గొండ పోలీస్‌స్టేషన్‌కు బదలీ చేశారు.

ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.....శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పూడు కృషి చేస్తానన్నారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడి



**తిరుమలగిరి, మార్చి10(మనం న్యూస్):** మండలంలోని బండ్లపల్లి, గుండెపురి గ్రామాలలో పల్లె పకృతి వనాలను, పాఠశాలలను ఎస్సీ కార్పోరేషన్ ఈడి శిరీష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాలలో పెంచుతున్న పల్లె ప్రకృతి వనాలని పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెల్ల ప్రకృతి వనాలలో మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని చెప్పారు.

# సివిల్ సర్‌వేంట్ ఆఫీసర్స్‌ని సన్మానించిన ఎంపీపీ



**తిరుమలగిరి, మార్చి10(మనం న్యూస్):** తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామ పంచాయతీలో మార్చి 4నుండి 10వరకు తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు తీరు, గ్రామ ప్రజల స్థితి గతలుపై అధ్యయనం చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈసందర్భంగా వారికి మండల పరిషత్ ఆఫీస్‌నందు ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత వారిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సురేందర్‌రావు, తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీవో మారయ్య, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో రైతు మృతి



**జాజిరెడ్డిగూడెం, మార్చి10(మనం న్యూస్):** పాము కాటుతో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. భాదిత కుటుంబ సభ్యులు తెల్పిన వివరాల ప్రకారం..... గ్రామానికి చెందిన గీస వీరయ్య(52) మత్స్యకార్మికుడిగా ఉంటూ తన సొంత వ్యవసాయ భూమిలో వరి పొలాన్ని సాగు చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మూసీ మాజీ ఛైర్మన్‌లు సాదుల నర్సయ్య, అల్వాల వెంకటస్వామి, టీఎంపీఎస్ ఛైర్మన్ ఈదూనూరి సంతోష్‌ముదిరాజ్‌లు, సర్పంచ్‌లు కుంభం ఉషారాణినాగరాజు, అల్లి సైదులు నివాళులర్పించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**జాజిరెడ్డిగూడెం, మార్చి 10 (మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలంలోని మండల ప్రజాపరిషత కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏఈ అశోక్, ఏపీవో ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఈసీ నాగేష్, సీవో సుధీర్‌రెడ్డి, సంతోష్, రేణుక, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అయిల్‌పామ్ పంటలపై రైతులకు అవగాహన

**జాజిరెడ్డిగూడెం, మార్చి10(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో శుక్రవారం అయిల్ పామ్ పంటపై రైతులకు అవగాహన కార్యక్రమంను హెచ్‌వో స్రవంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అయిల్ పంటపై రైతులు అధిక లాబాలు పొందవచ్చాన్నారు. ప్రభుత్వం రాయితీలు కూడా కల్పింస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో సత్యం, పతాంజలి కంపెని ప్రతినిధులు ముత్యంరాజు, రైతు కోఆర్డినేటర్ రాముడు, వెంకట్‌రెడ్డి, శ్రీను, సోమిరెడ్డి, దర్మాజి, రైతులు పాల్గొన్నారు.



